అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : స్పీకర్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : మండలం తెలికిపెంట పంచాయతీలో సోమవారం పలు అభివృద్ధి పనులకు స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపనలు చేశారు. తెలుగుపెంట గ్రామంలో సుమారు రూ. 62 లక్షల నిధులతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా సుమారు 55 లక్షల నిధులతో జల జీవన మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయి శంకుస్థాపన చేశారు. తెలుగుపెంట పంచాయతీ పరిధిలోని ఎల్‌పిఎమ్ అగ్రహారం, పర్వతాల పేట గ్రామాలలో సుమారు 19 లక్షల నిధులతో జల జీవన మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గడపకు జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరందించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో పెద్దఎత్తున చేపట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవిజి సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బేవర మల్లేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బేవర కృష్ణవేణి, వైస్ ఎంపీపీలు శివానంద బాబు, లావేటి అనిల్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ యడ్ల ఈశ్వరరావు, బూత్ కమిటీ కన్వీనర్ల ముదడ్ల రమణ, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బద్రి రామారావు, స్థానిక నాయకులు మీసాల లక్ష్మణరావు, కనపాక కృష్ణ, మీసాల రాము, వందన వెంకట్ నాయుడు, కొర్ని రాజారావు, కోర్ని నారాయణరావు తదితరులు, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల రక్షణకై ఏర్పడిన చట్టాలు దుర్వినియోగం చేయరాదు

విశాలాంధ్ర-నరసన్నపేట : బాలికలు, మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన చట్టాలు దుర్వినియోగం చేయరాదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్ అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ దేశ సాంప్రదాయాలను గౌరవించుకొని, తమ వైవాహిక జీవితాలను కాపాడుకోవాలని తెలిపారు. అలాగే నేటి సామాజిక మాధ్యమాల వినియోగంలో బాలికలు అప్రమత్తంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, డా.జి.రవికుమార్, డా.పి.అన్నాజీరావు, పవిత్ర, హారిక, వేంకటేశ్వరరావు, కృష్ణవేణి, పరమేశ్వరి, ఢిల్లీశ్వరరావు, మనీష్, శ్రీవిద్య, పావని తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలను అరికట్టడంలో ప్రతిఒక్కరి పాత్ర కీలకం : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ట్రాఫిక్ నిబంధనలతో పాటు ప్రతీ ఒక్కరి పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్పి జిఆర్ రాధిక పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో 34వ రహదారి భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.రాధిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా ఉపరవాణా అధికారి సి.హెచ్.శ్రీదేవి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ స్వచ్ఛత పక్వాడి - 2023 ఈ రోజు ఈ ముగింపు సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పలువురికి రహదారి భద్రతపై అవగాహనా కల్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. ప్రమాదానికి గురి అయిన వారికి ఒక భయం ఉంటుందన్నారు. డ్రైవర్స్ విధిగా కంటి పరీక్షలు చేయించు కోవాలన్నారు, అలాగే ప్రతీ ఒక్కరు విధిగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. మన జిల్లా పరిధిలో జాతీయ రహదారి ఎక్కువ భాగంగా ఉందన్నారు. పూర్తి నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేసిన వారు చాలా మంది ఉంటారు. తన తోటి డ్రైవర్ తప్పులు వారికి తెలియజేస్తూ డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లు చాలా మంది ఉన్నారని వారి కారణంగా చాలా వరకు ప్రమాదాలు ఆరికట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎటువంటి ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రక్త పరీక్షలు, రక్తదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.ఆర్.రాధిక పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాహన చోదకులకు సరైన అవగాహన లేక జిల్లాలో ప్రమా దాలు అధికమవు తున్నాయన్నారు. మితిమీరిన వేగంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని వేగాన్ని నియత్రించి వాహనాలు నడపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల డిప్యూటీ మేనేజర్ సతీష్, డి.ఎస్.పి ఎం.మహేంద్ర, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు వివిధ

శాఖల అధికా రులు, ఆర్.టి.సి అధికారులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నచ్చని ఏపనీ ప్రభుత్వం చేయదు : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రజలకు నచ్చని, ఇబ్బంది కలిగిన ఏపని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేయదని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దువ్వాడ శ్రీనివాస్ చాంబర్‌వల్ల మండలం పట్టుపురం పంచాయతీ కొండపేట గ్రామానికి చెందిన 25 మంది ఇట్టాపట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ ఇటీవల కోటబొమ్మాళిలో జరిగిన ఓ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు పట్టుపురం సర్పంచ్ మెట్ట సింహాచలం తమ పంచాయతీ పరిధిలో గల కొండ పేట గ్రామస్థులకు జగనన్న కాలనీ ఇళ్ళ స్థలాలు ఓ గ్రానైట్ కొండ దగ్గర ఇచ్చారని, ఈ స్థలాలు లబ్ధిదారులకు ఎవ్వరికి నచ్చలేదని వీరికి మరో దగ్గరకు మార్చి ఇల్లు స్థలాలు కేటాయించాలని ఆయన దువ్వాడకు కోరారు. దీంతో అయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రజలకు నచ్చిన దగ్గర ప్రభుత్వ స్థలం ఉన్న దగ్గర ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని చెప్పడంతో వారికి తనగ్రామం పక్కనే ఇళ్ళ స్థలాలు మార్చి అందజేశారు. అ ఇళ్ళ స్థలాలకు వెంటనే లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకొనేందుకు నీరు, విద్యుత్ సౌకర్యాలు వెంటనే కల్పిచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు చెంచులు, వీఆర్వో, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా సీనియర్ కెమెరామెన్ శ్యామ్ రక్తదానం

విశాలాంధ్ర- శ్రీకాకుళం : తన పుట్టినరోజు పర్వ దినం పురస్కరించుకొని సీనియర్ కెమెరామెన్ శ్యామ్ సుందర్ స్వచ్ఛందం గా రక్తదానం చేశారు. మంగళ వారం స్థానిక డే అండ్ నైట్ కూడలి ఆవరణలో ఉన్న న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. ప్రాణదాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధిగ్రస్తులను దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేశానని శ్యామ్ తెలిపారు. తన పుట్టినరోజు పురస్కరించుకొని రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని శ్యామ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాణదాత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ సభ్యులు మణికంత, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేర్చిది వైసీపీ ప్రభుత్వం

లోకేష్ పాదయాత్రతో ఒరిగేది ఏం లేదు
మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నెరవేర్చి దేశంలోనే గర్వించే ముఖ్యమంత్రిగా నిలిచారని, తెలుగుదేశం నాయకుడు నారా లోకేష్ పాదయాత్రతో ప్రజలకు ఒరిగేదేమి లేదని మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 21వ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో అమలుచేస్తున్న నవరత్నాల పథకాలను చంద్రబాబునాయుడు అమలుచేస్తామని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని, ఆయనను నమ్మే పరిస్థితి రాష్ట్ర ప్రజలకు లేదని అన్నారు. గతంలో బాబు వస్తే జాబ్ వస్తుందని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఇచ్చిన హామీలు చివరకు ఏంచేశారో నారా లోకేష్ చెప్పాలన్నారు. పలాస నియోజకవర్గంలో కనీసం 50 మందికి నిరుద్యోగ భృతి ఇవ్వగలిగారా అని ప్రశ్నించారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినా ఏకైక నాయకుడు జగన్మోహనరెడ్డి అని, తాను గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలద్వారా ఆర్థిక భరోసా అందించి వారికి తోడుగా ఉన్న ముఖ్యమంత్రి ఎంతో పారదర్శకతతో పరిపాలన చేస్తూ నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తున్నారన్నారు. చంద్రబాబు తనయుడు లోకేష్ ముందు తన తండ్రి మాయల కోసం తెలుసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న సమయంలో పగటి వేషగాళ్ల మాదిరిగా పూటకో వేషం వేసుకోవడం వారికి అలవాటై పోయిందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఘన విజయాన్ని సాధించి పెడతారనే ఎంతో నమ్మకంతో తాము పనిచేస్తున్నా మని అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశామని, వందల కోట్ల రూపా యలతో మంచినీటి పథకాన్ని భూమిపూజ చేశా మని గుర్తు చేశారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్మన్లు బొర బుజ్జి, మీసాల సురేష్, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, సి.హెచ్.సి చైర్మన్ భవానీ, కమిషనర్ రాజగోపాల్, తహశీల్దార్ మధుసూధనరావు, వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కౌన్సిలర్ పి.ప్రసాద్ పాల్గొన్నారు.

బాలికల సంక్షేమానికే అధిక ప్రాధాన్యం : ఏపీఎం

విశాలాంధ్ర-ఆమదాలవలస : గ్రామీణ ప్రాంతంలో మహిళా స్వయం శక్తి సంఘ సమావేశాలలో బాలికల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మహిళలు గ్రామ సంఘాలు, చిన్న సంఘాల సమావేశాలలో ముఖ్యంగా జండర్ ఇష్యూస్ పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలో ఒక ఉమెన్ పోలీసును నియమించి మహిళలు ముఖ్యంగా బాలికల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత స్తున్నట్లు వివరించారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య కార్యాల యములో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన జండర్ అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అందరికీ అవగాహన కల్పించడంతోపాటు, ఆడపిల్లలను పుట్టనిద్దాం బతక నిద్దాం.. చదవ నిద్దాం.. ఎదగ నిద్దాం.. ప్రతి కుటుంబంలో ఆడపిల్లల భవిష్యత్తే సమాజానికి గర్వ కారణమని సూచించారు. ప్రభుత్వం కూడా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్యం పట్ల ప్రతి సచివాలయంలో ఒక హెల్త్ సెక్రటరీ ను నియమించి కిశోర బాలికల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తూ, సానిటరీ నాప్కిన్స్ వినియోగం పై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం బాలికా విద్యకు, తదనంతర ఉపాధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి బొడ్డేపల్లి వేణమ్మ, కోశాధికారి రేణుక, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, గ్రామ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు రద్దు చేయండి

విశాలాంధ్ర - జలుమూరు: జిల్లాలో సంక్రాంతి సెలవులు ప్రకటించకుండా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు క్లాసులు నిర్వహిస్తూ ఉంటే చోద్యం చూసిన ఆర్ఎస్ఐఓ, డిఈఓలపై తక్షణమే విద్యాహక్కు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడుగారి రాజశేఖర్ కోరారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ సెలవుల్లో క్లాసులు నిర్వహించిన కళాశాలల, పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఉత్తమ క్రీడాకారులకు ఉద్దానం పుట్టినిల్లు

ఇచ్ఛాపురం నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: అన్నిరకాల క్రీడలను ఆదరిస్తూ వాటి మనుగడకు ఊతం ఇస్తున్న ఉద్దానం ప్రాంతం ఉత్తమమైన క్రీడాకారులను అందిస్తోందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు పిరియా సాయిరాజ్ అన్నారు.ఈ మేరకు మంగళవారం మండలం బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్రధర యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్‌లతో కలసి పిరియా సాయిరాజ్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం సాయిరాజ్, నర్తు రామారావులు ప్రారంభ సర్వీస్ లను చేసి ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రారంభ సమావేశంలో వక్తలు మాట్లాడారు. శ్రీచక్రధర యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టోర్నమెంట్ జరగడం ఆనందంగా ఉందని ఉద్దాన ప్రాంతంలో క్రీడలు విరాజిల్లేలా తమవంతు ప్రోత్సాహం కూడా అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్వీ నారాయణ స్వామి, మాజీ జడ్పీటిసి సభ్యులు పొందల కృష్ణారావు, వైస్ ఎంపిపి కర్రీ.గొప్పయ్య, యువజన సంఘ అధ్యక్షులు పొందల మురళి, వి.ఆర్.ఓ వజ్జ గిరిబాబు,గ్రామ పెద్దలు గొండ్యాల రామమూర్తి, బార్ల జగన్నాధం, ఎస్వీ ప్రవీణ్, మోహన రావు, పొందల నారాయణ మూర్తి, పొందల జానకి రామయ్య,లండ రాఘవులు, దుదిష్టి, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులు హేయం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : వృత్తిలో పోటీ, కుటుంబ సామాజిక పరిస్థితులు ఎదుర్కొంటూ కక్షిదారుల కోసం సేవలు అందించే న్యాయవాదులపై భౌతిక దాడులకు తెగబడటం హేయమైన చర్య అని స్థానిక బార్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజ్ పాత్రో అన్నారు. రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ సభ్యురాలిగా సేవలు అందిస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి.అన్నపూర్ణపై జరిగిన దాడిని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం బార్ అసోసియేషన్ కార్యదర్శి అధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపి కోర్టు విధులకు దూరంగా ఉన్నారు. న్యాయవాదులపై దాడులకు పూనుకునే వారిని తక్షణం గుర్తించి, ఏవిధమైన ప్రలోభాలకు ఆస్కారం లేకుండా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. న్యాయవాదుల రక్షణ కోసం అధికారులు, పోలీస్ విభాగాలు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గిన్ని సీతయ్య ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆర్. దేవరజ్, సభ్యులు ఎన్.రమణయ్య, ఎం.సోమశేఖర్, ఎస్వీఎస్ రంగారావు, బి.జగ్గారావు, జె.కామేష్, ఏ.నారాయణరావు, ఎస్.ఎల్.నారాయణ, ఏ.భైరాగి, ఏ.సత్యన్నారాయ, డి.కృష్ణమూర్తి, భీమరావు, ప్రహలాద్, మనోజ్ కుమార్ సామంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ అధ్యక్ష్యునిగా బాబూరావు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం కవిటి మండలాలకు గాను ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ కమిటీ ది ప్రత్యేక స్థానం. సదరు కమిటీ అధ్యక్ష పదవికి ఎప్పుడు పోటీ తీవ్రంగానే ఉంటుంది. సాధారణంగా అధికారిక పార్టీ కనుసన్నలలో, నియోజకవర్గ నాయకుని దన్నుతో ఆ పదవిని నిర్వహించుకుంటారు. గతంలో ఈ పదవికి పెద్ద ఎత్తున పోటీ జరిగి మున్సిపాలిటీ కి చెందిన మహిళకు స్థానం కల్పించారు. తాజాగా అధికార పక్షం తీసుకున్న నిర్ణయం మేరకు ఏ.ఎం.సి. చైర్మన్ స్థానం ఎస్సీలకు రిజర్వ్ చేశారు. అయినా పోటీలో ఎవ్వరూ తగ్గలేదు. ఇప్పటికే డి.సి.ఎం.ఎస్ అధ్యక్షురాలు నల్ల సుగుణ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళే. మరోప్రక్క సామాజిక సమీకరణాలు బేరీజు వేసుకుంటూ వై.సి.పి యంత్రాంగం ఏ.ఎం.సి చైర్మన్ గిరీ కూడా ఎస్సీలకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈనేపథ్యంలో ఆ పదవిని దక్కించుకోవాలని ప్రయత్నాలు సాగించిన కవిటి మండలానికి చెందిన ఇద్దరు ఎస్సీ అభ్యర్థులు వై.సి.పి నియోజకవర్గ ఇంచార్జీ పిరియా సాయిరాజ్‌కు సన్నిహితంగా ఉన్నవారే. వీరిలో ఒకరైన నూతల పాటి బాబూ రావుకు నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో స్నేహ సంబంధాలు ఉన్నాయి. ఆయన మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్ వీరాభిమాని, ప్రధాన అనుచరులలో ఒకరు. ఒక ప్రక్క లల్లు అండదండలు, మరో ప్రక్క నియోజక వర్గ ఇంచార్జీ పిరియ సాయిరాజ్ ఆశీస్సులు పొందడంలో సఫలీకృతుడైన బాబూరావుకు ఎట్టకేలకు ఏ.ఎం. సి చైర్మన్ పదవి వరించింది. బాబూ రావు కు పదవి పట్ల ఎస్సీ సామాజిక వర్గ నాయకులతో పాటు ఇతర వై.సి.పి నాయకులు హర్షాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నాయకుల మన్ననలు పొందేలా, పార్టీ అధినేత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిర్వర్తిస్తానన్నారు. తనకు ఏ.ఎంసి చైర్మన్‌గా ప్రజల ముందు నిలిపిన జిల్లాకు చెందిన మంత్రులు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇంచార్జీలు, ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంచార్జీ పిరియా సాయిరాజ్, తన రాజకీయ మార్గదర్శి నరేష్ కుమార్ అగర్వాల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

సుస్థిర వనరులు సృష్టించడమే ఉపాధి పథకం లక్ష్యం

విశాలాంధ్ర-గార : గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర వనరులు సృష్టించడమే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అంతిమ లక్ష్యమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుడు జీవి చిట్టి రాజు అన్నారు. మంగళవారం గార మండలం వాడాడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ, గ్రామాల్లో పేదరికం తరిమికొట్టడం, ఆర్థిక అసమానతలను రూపు మాపడం, వలసల నివారణ, స్థానికంగానే ఉపాధిని కల్పించడం, వ్యక్తిగత ఆదాయం పెంపొందించే విధంగా పనులు చేపట్టడం వంటివి ఉపాధి పథకం ప్రాధాన్యత అంశాలని కూలీలకు వివరించారు. 100 పని దినాలు ప్రతి వేతనదారుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చేపట్టిన పనులు నాణ్యతతో పాటు పారదర్శ కంగా ఉండాలన్నారు. ప్రధానంగా సమయపాలన పాటించాలని, గరిష్ట వేతనం పొందడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో పిడి వెంట ఏపిఓ సంధ్యారాణి, ఈసీ నారం నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్‌లో నాయుడు, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

27న పీసీసీ ప్రెసిడెంట్ శ్రీకాకుళంలో పర్యటన

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు., ఈనెల 27వ తేదీన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో ఏడు రోడ్ల జంక్షన్ నుంచి ఇందిరా విజ్ఞాన్ భవన్ వరకు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి సంబంధించి పోస్టల్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడయాత్ర ముగింపు కార్యక్రమాలకు కాశ్మీర్లో ముగుస్తుందని, దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరుస్తూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ వివిధ విధానాలు బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నిరంకుసత్వ పాలనపై ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు. గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ విధివిధానాలను జనవరి 26 నుంచి మార్చి 26 వరకు ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సనపల అన్నాజీరావు, దేశెళ్ల గోవింద మల్లి బాబు, చింతాడ దిలీప్ కుమార్, అంబటి కృష్ణారావు, కొత్తకోట సింహాద్రినాయుడు, కొత్తకోట లక్ష్మి, దుప్పట్ల మధుసూదనరావు, మంత్రి నరసింహమూర్తి, దన్నాన భోగి నాయుడు, తెంబూరు మధుసూదన్‌రావు, రెల్ల సురేష్, వి.శాంతారావు, పైడి నాగభూషణరావు బస్వా షణ్ముఖరావు, కెవిఎల్ఎస్ ఈశ్వరి, ఆపోతుల వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : పాతర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి సంఘ సమావేశం సంఘ చైర్మన్ పిన్నింటి రజని అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.ధనుంజయరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కన్వీనర్ డా. ఎల్.గిరిబాబు, కమిటి మెంబర్లు డా. బి.క్రిష్ణ చైతన్య, గొర్లె రాధాక్రిష్ట, డి.యర్రమ్మ, సిబ్బంది హాజరు హాజరయ్యారు. ఈ సమా వేశంలో ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై సమీక్ష జరిపి తగు సూచనలు చేశారు.

గ్రామాల అభివృద్ధికి యువతే కీలకం

శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజారపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-కవిటి : గ్రామాల అభివృద్ధికి యువతే కీలకమని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి అశోక్ అన్నారు.ఈ మేరకు మంగళవారం మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బెందాలం అశోక్‌తో కలిసి పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకొవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని జాతీయస్థాయిలో వారి ప్రతిభ, నైపుణ్యం చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, మాజీ జడ్పిటిసి సభ్యులు, తెదేపా సీనియర్ నాయకులు పొందల కృష్ణారావు,బి రమేష్, సోంపేట మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, మణి చంద్రప్రకాష్, బాసుదేవ్ రౌలో, సంతోష్ పట్నాయక్, లోళ్ల శ్రీనివాస్, బార్ల చిన్నబాబు, రంగా రౌల్లో, శ్రీనివాస పట్నాయక్, భావన నారాయణమూర్తి, తమరాల హరనాథ్, చక్రధర యువజన సంఘం అధ్యక్షులు వి మురళీధర్, గ్రామస్తులు, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఇసకలపాలెం విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-సోంపేట : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి 4×100 మీటర్ల రిలే పోటీల్లో ఇసకలపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి అంబటి హేమరాజు ద్వితీయ స్థానంలో నిలిచి సత్తా చాటాడు. ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన పోటీల్లో అండర్ 14 విభాగంలో ఈ ఘనత సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు పి.మనీషా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆ విద్యార్థిని అభినందించారు.

ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే సమరయాత్ర జయప్రదం చేయండి

విద్యార్థి యువజన సంఘాల పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఐదు కోట్ల ఆంధ్రులను మోసం చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక హెూదా విభజన హామీల అమల కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని విద్యార్థి, యువజన సంఘాలు పిలుపు నిచ్చాయి. మంగళవారం స్థానిక క్రాంతి భవన్ లో విద్యార్థి యువజన సంఘాలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. యుగంధర్, ప్రత్యేక హెూదా సాధన సమితి జిల్లా అధ్యక్షులు జి నర్సు నాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ లు మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిన బిజెపికి వ్యతిరేకంగా రాష్ట్ర హక్కుల కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ లేదు. పోలవరం ప్రాజెక్టు నిధులు లేవు. విశాఖ రైల్వే జోన్ ఊసే లేదని, అమరావతి రాజధానికి నిధులు లేవన్నారు. 11 రకాల విద్యాసంస్థలకు నిధులు ఇవ్వకుండా, రామాయపట్నం పోర్టు కూడా పూర్తిచేసే దాఖా లేదని వారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ, రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఐదు కోట్ల ఆంధ్రులు కావాలో, మోడీ కావాలో జగన్మోహన రెడ్డి తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 4వ తేదీన శ్రీకాకుళం జిల్లాకు చేరుతున్న ప్రత్యేక హెూదా బస్సు సమర యాత్రను అన్ని విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, రైతు సంఘం నాయకులు చాపర వెంకటరమణ, ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నరసింహులు, సిపిఐ పార్టీ నాయకులు చాపర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు, నిమ్మాడ కృష్ణమూర్తి అన్నారు. మంగళ వారం ఆయన జగనన్న కాలనీల్లో ఇళ్ళు నిర్మాణం చేసుకునే లబ్ధిదారుల వద్ద సంతకాలు సేకరణ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేదల కోసం మంజూరు చేసిన కాలనీల్లో వసతులు కల్పించకపోవటంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. అలాగే గత ప్రభుత్వ హాయంలో నిర్మాణం చేసుకోనే టిడ్కో ఇళ్ళకు ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ లబ్ధిదారుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 30వ తేదీన మండల తహాశీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని, వచ్చే నెల 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేస్తామని, అలాగే ఫిబ్రవరి 22వ తేదీన విజయవాడలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ లబ్ధిదారులు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

30న డిగ్రీ కాలేజ్‌లో జాబ్ మేలా

విశాలాంధ్ర-టెక్కలి : ఈ నెల 30వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్ హాల్ నందు జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. గోవిందమ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ జాబ్ మేళ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ గైడెన్స్ సెల్. ఐసీఐసీ బ్యాంకు వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ ఉద్యోగాలకు 24 సంవత్సరాలు దాటని డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు మరియు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అన్ని గ్రూప్స్ విద్యార్థులు అర్హులని ఆసక్తి కలిగిన వారు 30వ తేదిన ఉదయం 10 గంటలకు డేట్ అఫ్ బర్త్ ఇతర డిగ్రీ సర్టిఫికేట్స్ తో స్థానిక డిగ్రీ కాలేజీలో హాజరు కాగలరని. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు వినియోగించు కోవలన్నారు.

సకల జన సంక్షేమం జగనన్నకే సాధ్యం : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు: స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ సకల జన సంక్షేమ అభివృద్ధితో పాటు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98.74శాతం అమలుచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం కనిమెట్ట గ్రామపంచాయతీ పరిధిలో రామదాసు పురం గ్రామంలో సుమారు 73 లక్షల నిధులతో మరియు రాపాక పంచాయతీ పరిధిలోని ఇల్లయ్య గిరి పేట గ్రామంలో సుమారు 55 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్టు వివరించారు.వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అని పునరుద్ఘాటించారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితులను ఆదుకోవటంతో పాటు విమానాశ్రయాలు, నౌకాశ్రయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అంతే స్థాయిలో సంక్షేమాన్ని అందించటమే సీఎం ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ లోళుగు కాంతారావు,మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోంచాడ రమన మూర్తి,మార్కెట్ కమిటీ అధ్యక్షులు బడాన సునిల్, వైస్ ఎంపీపీలు వండన వెంకటరావు, ప్రముఖవ్యాపారవేత్తగుడ్ల మోహనరావు, పొందూరు టౌన్ వైసీపీ అధ్యక్షులు గాడు నాగరాజు,స్థానిక సర్పంచులు బొడ్డేపల్లి గంగాధర్, కొంచాడ గిరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు,అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీ స్థలంలో ఆక్రమణలు

భారీ పోలీసు బందోబస్తు మధ్య తొలగింపు
మా స్వంత స్థలమంటూ కోర్టు పత్రాలను చూపించిన బాధితులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం దండు గోపాలపురం గ్రామంలో జగనన్న కాలనీకి సంబంధించిన స్థలంలో ఉన్న ఆక్రమణలు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు మధ్య పొక్లెయిన్ లతో మంగళవారం తొలగించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గతంలో రెవెన్యూ అధికారులు జగనన్న కాలనీ నిర్మించేందుకు సర్వే నంబర్ 213-4లో స్థలం కేటాయించారు. ఆ స్థలం మా తాతలు తండ్రులు నుంచి, మాది అంటూ ఆగ్రామానికి చెందిన వెండి సూర్యనారాయణతోపాటు మరో ముగ్గురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే జగనన్న కాలనీకి ఆ స్థలం రెవెన్యూ అధికారులు కేటాయించారని, ఆ స్థలం నుంచి ఫిర్యాదుదారులు తప్పుకోవాలని సంతబొమ్మాళి మండల తాసిల్దార్ కే చలమయ్య 15 రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. అయినా ఫిర్యాదుదారులు తమకు కోర్టు ఇంజక్షన్ ఇచ్చిందంటూ ఆ స్థలంలోనే వరిచేలు కుప్పలు వేసి ఉంచారు. రెవిన్యూ అధికారులు నోటీసులు ఇచ్చిన స్థలం నుంచి ఖాళీ చేయకపోవడంతో, మంగళవారం సంతబొమ్మాలి, కోటబొమ్మాలి, నౌపడ ఎస్సైలతో పాటు ఆర్ముడు రిజర్వుడ్ పోలీసులు 50 మంది సమక్షంలో, పొక్లెయిన్లతో గడ్డి కుప్పలను తొలగించే చర్యలు చేపట్టారు. తమకు కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ పత్రాలు తమ దగ్గర ఉన్నాయంటూ తాసిల్దార్ కు ఫిర్యాదుదారులు చూపించారు. అయినా న్యాయస్థానం జగనన్న కాలనీకి సంబంధించ ఆక్రమణలు తొలగించమని క్లియరెన్స్ ఇచ్చారని, ఈ మేరకే తొలగించడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు. దీనికి సంబంధించిన పత్రాలు టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉంటాయని మీరు అవసరమైతే పరిశీలించుకోవచ్చు అని తాసిల్దార్ సమాధానం ఇచ్చారు.

ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పలాస : జీవిత బీమా సంస్థలో ఏజెంట్లుగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ అధ్యక్షులు జనగ రాజేంద్రనాయుడు అన్నారు. ఏజెంట్ వృత్తి సంరక్షణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పలాస ఎల్ఐసి కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెంట్ల సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాశీబుగ్గ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, కోశాధికారి పి.వాసుదేవరావు, సీనియర్ ఏజెంట్లు కె.పి రామన్న, టి.కర్రెన్న, బి.కోదండరావు, ఎన్.ప్రకాశరావు, సుందరరావు, శ్రీనివాసరావు, ధర్మరాజు, ప్రభులు పాల్గొన్నారు.

26న మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-సోంపేట : స్థానిక హృదయం ఫౌండేషన్ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 26న సోంపేటలో రాగోలు జెమ్స్ హాస్పిటల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, వ్యవస్థాపకుడు కర్రి మిన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ఎస్ఎస్‌వి కాంప్లెక్స్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం వరకు కేన్సర్ సమస్యలు, కిడ్నీసమస్యలు, గుండె సమస్యలు, కీళ్ల సమస్యలపై వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతీయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆశా వర్కర్లకు నియామక పత్రాలు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణానికి సంబంధించి నూతనంగా ఎంపిక చేయబడిన ఆశా వర్కర్లకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌పిరియా విజయ చేతుల మీదుగా మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, మద్దు రాజారావు, రౌతు విశ్వనాథం, సర్పంచ్ నగిరి ప్రభావతి, శిలగాన భాస్కరరావు, ఎంపిటిసి పొడుగు కామేష్, ఎంపిడిఓ బెందాళం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మన కర్తవ్యం

విశాలాంధ్ర-సోంపేట : రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి వ్యక్తి కర్తవ్యమని ఇచ్ఛాపురం మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. సోంపేటలో మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు వాహన చోదకులు విధిగా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనం యొక్క సర్టిఫికేట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో బారువ ఎస్సై సత్యన్నారాయణ, కవిటి ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

పాత్రఖండలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం పాత్రఖండ గ్రామంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన వ్యత్యాసాలు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, సర్పంచ్ ఖగేశ్వరరావు, ఎంపిటిసి అకేటి నాగేశ్వరరావు, కోఆప్షన్ మెంబర్ బినోద్‌కుమార్ పండా, మోహనరావు, సిలగాన భాస్కరరావు, సనపల కిరణ్, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల వైస్ ఎంపిపిలు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు, ఎంపీటిసి సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమ పరవళ్ళు : స్పీకర్

విశాలాంధ్ర-ఆమదాలవలస : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల సంక్షేమ పథకాలతో గడప గడపలో సంక్షేమ పరవళ్ళు తులతూగుతున్నాయని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఈమేరకు మంగళవారం తిమ్మాపురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పేదరికం, అసమానతలపై పోరులో భాగంగా ప్రతి ఒక్కరికీ ఉన్నత విద్యా ప్రమాణా లు, మెరుగైన వైద్య సేవలు అందరికీ చేరువ కావాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్ కృషిచేస్తున్నారని చెప్పారు. పేదల జీవితాలకు సుస్థిర చేకూర్పునిచ్చే నిశ్చయంతో వై.ఎస్.ఆర్ జగనన్న కాలనీలతో భరోసా ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఎవరెన్ని విమర్శలు చేసినా వెరవక నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం శ్రమించే జగన్ నాయకత్వాన్ని ప్రజలు బలపరిస్తే రానున్న రోజుల్లో మరింత సంక్షేమ లబ్ధిని పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కమిషనరు కె.అప్పలనాయుడు, తహశీల్దార్ ఎస్.గణ పతిరావు, నాయకులు బి.రమేష్ కుమార్, ఏ.ఉమామహేశ్వర రావు, పి.శ్రీనివాసరావు, బి.చిన్నం నాయుడు ఎస్.కామేశ్వరరావు, వై.గిరి, ఎస్.రామారావు, కె. అప్పలనాయుడు, ఎం.చక్రధర్, కె.కిరణ్ తదితర మునిసిపల్, రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్, వ్యవసాయ శాఖాధికారులు, మేప్మా, వార్డు సచివాలయం కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నమోనా మోడల్ పేపర్స్‌ను ఆవిష్కరించిన ఏపీ ఎన్‌ఎస్

విశాలాంధ్ర-టెక్కలి : ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి (ఏపీ ఎన్‌ఎస్) నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు తలసముద్రం సూర్యం ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ నమూనా మోడల్ పేపర్లను స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ వివి నాగేశ్వరరావు చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఈ నమూనా పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, పోటీ పరీక్షలు అంటే భయం పోతుందని, ఇలాంటి నమూనా పరీక్షలు విద్యార్థులు రాయడం వలన వారిలో ఒక ధైర్యం వస్తుందని, తద్వారా వారు అనుకున్న లక్ష్యానికి చేరుకోగలరని, మన ప్రాంతంలో ఈ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విష్ణుమూర్తి, మన్మధరావు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే జరిమానా : సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-టెక్కలి : ఇకమీదట హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనం నడిపిన వారికి జరిమానా విధించాలని ఈ మేరకు కాశీబుగ్గ డిఎస్పీకి సర్క్యులర్ పంపుతానని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహనా సదస్సులో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాల్గు ఈ ల ప్రాధాన్యతను వివరించారు. మొదటి 'ఈ' రోడ్డుభద్రత గూర్చిన ఎడ్యుకేషన్, రెండో 'ఈ' రోడ్డు డిజైన్, వెహికల్ డిజైన్, ట్రాఫిక్ డిజైన్లకు సాంకేతిక పరిష్కాలు కనుగొనుట, మూడవ 'ఈ' ఎన్ఫోర్స్మెంట్, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ 2019 రోడ్డు భద్రత చట్టాల గూర్చి భయపెట్టి చెప్పే వ్యవస్థ, నాల్గవ 'ఈ' ఎమర్జెన్సీ, అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదం జరిగిన వారికి ఆసుపత్రికి తీసుకెల్లుట వంటి అంశాల గూర్చి ఆయన వివరించారు. గత ఏడాది దేశ వ్యాప్తంగా 41432 రోడ్డు ప్రమాదాలు జరగగా అందులో 1.53 లక్షల మంది మృతిచెందారన్నారు. సాంకేతిక కారణాల కంటే మానవ తప్పిదాల వల్లే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. తను తిరుపతిలో ఇంజినీరింగ్ కోర్సు చదువుతున్నపుడు తన మిత్రుడు కొన్ని మీటర్ల దూరంలో ఉన్న వసతి గృహానికి ద్విచక్ర వాహనంపై వెల్తూ ప్రమాదానికి గురై బంగారు భవిష్యత్తు చేతులారా చేజార్చుకున్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. మోటార్ వెహికల్ ఇనస్పె క్టర్ డి.సంజీవరావు మాట్లాడుతూ భద్రతా పక్షోత్సవాల ఆవస్యకతను వివరించి. విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్.ఐ ఎల్.రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల నౌపడా ఆర్ఎస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గూర్చి మానవతా కోణంలో వివరించారు. బొప్పాయిపురం, అక్కవరం, ఆదిఆంధ్రావీధి వద్ద నిబంధనలకు విరుద్దంగా రోడ్డు దాటే పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు మాట్లాడు తూ కళాశాల డ్రైవర్లు అతివేగంగా బస్సులను నడపరాదని, ముఖ్యంగా మనబస్సులను మనమే అధిగమించేందుకు ప్రయత్నించడం వంటివి చేయకూడదని, కళాశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: జాతీయ స్థాయి సాంకేతిక విద్యా సంస్థల్లో ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న జేఈఈ తొలి విడత మెయిన్స్ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జిల్లాలో రెండు కేంద్రాల్లో మంగళవారం ప్రారంభమైంది. ఈ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ వరకు రెండు షిఫ్ట్‌ల్లో కొనసాగనున్నాయి. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలేం), శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 అయనుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు జరుగుతున్నాయి. నిర్దేశించిన పరీక్షా సమయానికి అరగంట ముందు వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు షిఫ్టుల్లో కలిపి 348కి 344 మంది హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో రెండు షిఫ్టుల్లో కలిపి 200 మందికి 198 మంది హాజరయ్యారు. రెండు కేంద్రాల్లో మొత్తం 548 మందికి 542 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

వేసవిలో తాగునీటి సమస్య ఉండకూడదు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వస్తున్న వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి కష్టం ఉండకూడదని మండలం చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి చిన్నమ్మడుఅప్పలస్వామి సచివాలయ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎక్కడైన మంచినీటి బోర్లు, బావులు మరమ్మత్తులకు గురైతే వెంటనే వాటిని బాగుచేయాలని తెలిపారు. అందులో భాగంగా పంచాయతీ పరిధిలో గల ఊడికలపాడు గ్రామంలో పాడైన మంచినీటి బోరును వెంటనే బాగుచేసి ప్రజలకు తాగునీటిని అందజేశారు.

ఎన్‌హెచ్‌ఏఐ చైర్‌పర్సన్ దృష్టికి టోల్‌ప్లాజా సిబ్బంది సమస్యలు

చంద్రబాబుకు కలిశెట్టి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : చిలకపాలేం టోల్‌ప్లాజా సిబ్బంది సమస్యలను ఎన్‌హెచ్‌ఏఐ చైర్‌పర్సన్ దృష్టికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తీసుకువెళ్లినట్లు ఏఎంసీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇటీవల జిల్లాకు విచ్చేసిన చంద్రబాబునాయుడును టోల్‌ప్లాజా సిబ్బంది కలిసి వినతిపత్రాన్ని అందజేశారన్నారు. ఈ మేరకు చంద్రబాబు స్పందించి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు లేఖ రాయడం ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఐ ఎ.ఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ స్థానిక ప్రతినిధి , బార్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజ్ పాత్రో ఆధ్వర్యంలో ఐ.ఏ.ఎల్ వార్షిక క్యాలెండర్ డైరీ లను మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణ లోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గిన్ని సీతయ్య, కోశాధికారి ఆర్. దేవరాజ్, ఎస్.రమణయ్య, ఎం.సోమశేఖర్, ఎన్వీఎస్ రంగారావు, ఎస్.ఎల్.నారాయణ, ఏ. భైరాగి, డి. కృష్ణ మూర్తి, ప్రహలాద్, మనోజ్ కుమార్ సామంత్ తదితరులు పాల్గొన్నారు. ఐక్యత తో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ఐ.ఏ.ఎల్ సాగిస్తున్న పోరాటం గొప్పదని న్యాయవాదులు ఈసందర్భంగా అన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హెడ్ కానిస్టేబుల్

విశాలాంధ్ర-హిరమండలం: ప్రజలు అన్ని రంగాల్లో అప్రమత్తంగా ఉండాలని మంగళవారం సాయింత్రం హిరమడలం చిన్న కోరాడ జంక్షన్ వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే టప్పుడు చాలా అప్రమత్తం ఉండాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అతివేగం ప్రమాద కరమని ప్రమాదాలు జరుగకుండా ప్రతీ ఒక్క వాహనదారుల అప్రమత్తంగా ఉండాలని కోరారు. అపరిచితులు పట్ల అప్రమత్తంగా ఉండి దొంగతనాలు నివరించ వచ్చని, సైబర్ నేరాలు పట్ల దృష్టి సారించమని ప్రజలు వీటిపై పిర్యాదు స్టేషన్‌లో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ పీసీలు మెండ ప్రసాద్, కె శ్రీనివాస్, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీలో లా కోర్సుల్లో ఈ ఏడాది ప్రవేశాలకు బ్రేక్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో మూడేళ్ల లా కోర్సులో ఈ ఏడాది (2022-23) ప్రవేశాలకు బ్రేక్ పడింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) గుర్తింపు లేకపోవడంతోనే ఈ ఏడాది ప్రవేశాలను నిలివేశారు. ఆంధ్రా యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న పీజీ సెంటర్ (ఎచ్చెర్ల) 2008లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. పీజీ సెంటర్‌గా ఉన్నప్పటి నుంచే ఈ క్యాంపస్‌లో న్యాయ కోర్సులను నిర్వహించేవారు. అయితే వర్సిటీగా ఏర్పడిన తర్వాత మహాత్మా జ్యోతిరావు పూలే న్యాయ కళాశాలగా ఏర్పాటుచేసి, అడ్మిషన్లు స్వీకరిస్తున్నారు. వర్సిటీ ఏర్పాటైన తొలినాళ్లలో 2010లో అంబేద్కర్ వర్సిటీ బీసీఐ కమిటీ బృందం సందర్శించింది. ఆ తర్వాత ఒక్కసారి కూడా ఈ కమిటీ సభ్యులు వర్సిటీని సందర్శించలేదు. ప్రతి మూడేళ్లకోసారి వర్సిటీలో లా కోర్సుల గుర్తింపునకు, బీసీఐ కమిటీ సందర్శనకు వర్సిటీ అధికారులు అవసరమైన మొత్తాన్ని చెల్లిస్తున్నారు. గతేడాది నవంబరులో కూడా ఈ మేరకు 8.5 లక్షల రూపాయలు వర్సిటీ అధికారులు చెల్లించినా, బీసీఐ బృందం సందర్శించలేదు సరికదా అడ్మిషన్లు కూడా అనుమతించలేదు. బీసీఐ గుర్తింపు జాబితాలో అంబేద్కర్ వర్సిటీ న్యాయ కళాశాల లేకపోవడంతోనే ఈ ఏడాదికి బ్రేక్ పడింది. ఈ విషయమై వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్ ఏ రాజేంద్రప్రసాద్ వద్ద ప్రస్తావించగా, బీసీఐ కమిటీ సందర్శనకు, గుర్తింపునకు 8.5 లక్షల రూపాయలు చెల్లించాం. అడ్మిషన్ల కోసం బీసీఐ ఉన్నతవిద్యామండలి అధికారులను సంప్రదించాం.

ఉపాధ్యాయుని పేరుతో మోసం... 15వేలకు టోపి

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం జోగిపాడు గ్రామంలో అక్కడ పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు పేరు చెప్పి ఓ మోసగాడు 15వేల రూపాయలకు కుచ్చు టోపి వేసిన సంఘటన. ఆదివారం... చోటు చేసుకుంది. వివరాలు ఇవి...గ్రామంలో హెచ్చ్. ఎం గా పనిచేస్తున్న ఉపాధ్యాయుని కి అవసముంది, మీ దగ్గరకు నన్ను పంపించాడు. ఇదిగో మాట్లాడండి అంటూ మోసగాడు తన ఫోన్ ను కరణం రమణ కు ఇచ్చాడు నాకు అవసరం డబ్బులు ఇవ్వండి అని అవతల వ్యక్తి అన్నారు.సరే అని గ్రామంలో పనిచేస్తున్నారు. ఏ అవసరం ఎమోఅని 15 వేల రూపాయలు ఇచ్చాడు ఈ డబ్బులు పట్టుకొని సదరు మోసాగాడు ఆ గ్రామం నుండి ఉడా ఇంచాడు. సోమవారం సదరు ఉపాధ్యాయుడు పాఠశాల కు విధి నిర్వహణ లో వచ్చారు మాస్టర్ గారుడబ్బులు అందాయా అని కరణం రమణ(మోసపోయిన వ్యక్తి) ఉపాధ్యాయుని అడగడం ఆయన విస్తుపోవడం జరిగింది తాను ఎవరిని పంపించలేదు అని అన్నారు. కాగా తాను మోసపోయానని గ్రహించి న కరణం రమణ పోలీస్ లకు ఈ సంఘటన పై ఫిర్యాదు చెయ్యడానికి సిద్దమవుతున్నారు.

నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ట్రిపుల్ ఐటీ, శ్రీకాకుళం క్యాంపస్‌లో జరుగుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇస్తామని డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. ఇక్కడి క్యాంపస్‌లో మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.6.67 కోట్లతో నిర్మిస్తున్న అకడమిక్ బ్లాక్‌ను ఈ ఏడాది అక్టోబరుకు సిద్దంచేస్తున్నామని చెప్పారు. అలాగే రూ.2.82 కోట్లతో ప్రస్తుతం ఉన్న భవనాలపై భోజనాల కోసం అదనపు వసతి, రూ.3.5 కోట్లతో ఇంజనీరింగ్ ల్యాబ్‌లను ఏప్రిల్ నాటికి పూర్తిచేస్తామన్నారు. అకడమిక్ బ్లాక్‌లో దివ్యాంగులు కూడా సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఎల్‌డీ సుధాకర్‌బాబు, పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ డీఈ వెంకటరెడ్డి, ఏఈ కోదండరావు, ట్రిపుల& ఐటీ ఏఈ సురేష్ తదితులు పాల్గొన్నారు.

గృహ సారధులు బాధ్యతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిర్వహించాలి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియామకం జరిపిన గృహసారథులు ప్రజలకు మరింత చేరువై ప్రభుత్వ సంక్షేమ పథకాలు పై ప్రచారం చేస్తూ మండల సచివాలయ కన్వీనర్ల ఇంచార్జ్ మోడీ భాస్కర్ రెడ్డి తెలియజేసిన బాధ్యతలు నిర్వర్తించాలని సంతబొమ్మాలి మండలం జడ్పిటిసి పాల వసంత రెడ్డి అన్నారు. మంగళవారం సంతబొమ్మాళి, హనుమంతునాయుడుపేట, తుంగామ్, వడ్డీ తాండ్ర సచివాలయాల పరిధిలో మండల కన్వీనర్ల ఇంచార్జ్ మోడీ భాస్కర్‌రెడ్డి గృహసారుదుల నియామకాల పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా జడ్పిటిసి వసంత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల ఇళ్ళకి లబ్ధిదారుల చేతికి అందాలనే ఉద్దేశంతో ఈ నియామకాలు జరిపారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు ఆయా పంచాయతీల సర్పంచులు అరేయ్ రామిరెడ్డి కోత సతీష్, హనురావు, ప్రసాద్, ఆయా పంచాయతీల కార్యదర్శి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఎంపీపీ కన్వీనర్ల ఇంచార్జ్ లకు ఆయా పంచాయతీల సర్పంచులు సన్మానించారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-పలాస : మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. అనంతరం బేటి బచావో.. బేటి పడావో అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలికలను రక్షించడం, పిల్లల లింగ విష్పత్తులు సరిచేయడం, బాలికలకు ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన వాతావారణాన్ని సృష్టించడం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంతరావు, కె.శ్రీనివాసరావు, జనార్ధనరావు, పద్మ, శివప్రసాద్, యామిని, భీమశంకర్‌లు పాల్గొన్నారు.



హిరమండలంలో : మండలకేంద్ర మైన హిరమండలం ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో మంగళవారం ఘనంగా ఎస్ ఓ ఎస్ కృష్ణ వేణి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థునులకు వ్యాసరచనలు, డిబేట్ నిర్వహించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఓ. కృష్ణవేణి మాట్లాడుతూ ఆడపిల్లలను ఆదరించాలని, సమాజంలో ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, ఆడపిల్లలు కు బాల్య వివాహ లు చేయొద్దని, బాలికల ప్రాముఖ్యత ను విద్య, ఎదుగుదల తదితరవిషయాలు పై వివరించారు, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అరసవల్లిలో : జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నగరంలో గల మున్సిపల్ కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాలలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం దక్షిణ భారతదేశ కన్వీనర్ గొందు సీతారాం ఆదేశానుసారం, శ్రీకాకుళం జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కన్వీనర్ కొత్తకోట శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి మొదలవలస వాసుదేవ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలతో పాటు మహిళలకు పెద్దపీట వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లక్ష్మి ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం సిఆర్పిఎఫ్ కన్వీనర్ కొత్తకోట శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి మొదలవలస వాసుదేవ కుమారులు మాట్లాడుతూ సమాజంలో బాలికలు వివక్షకు గురవుతున్నారని, వారి హక్కులు విద్య ఆరోగ్యం సామాజిక ఎదుగుదల మొదలైన వాటిపై అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ బాలిక దినోత్సవం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనవరి 24వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుతుందని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి కృష్ణారావు బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు వివక్షకు గురవుతున్నారని, వాటిని అరికట్టి, వాళ్ళ యొక్క హక్కులను కాపాడే బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఎస్ఐ ప్రవళిక మాట్లాడుతూ బాలికలు తమ యొక్క స్వేచ్ఛ జీవితాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా బతకడానికి వారి హక్కులు కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలని, ఆడపిల్లల ఎదుగుదల వారి తల్లిదండ్రుల పెంపకం పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. సిడిపిఓ శోభ రాణి మాట్లాడుతూ సమాజంలో బాలికలను చిన్న చూపు చూస్తున్నారని, వారి యొక్క హక్కులను వారికి తెలియజేసి ముందుకు తీసుక వెళ్లాలని, సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు గన్నప్పుడు, సిఆర్పిఎఫ్ సభ్యులు సింగూరు ప్రవీణ్ కుమార్, మోహిని, ప్రవీణ్, సతీష్, రజనీకాంత్, సచివాలయ మహిళా పోలీస్ రత్నకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో : భారతీయ సమాజం లో మహిళలకు అత్యంత గౌరవం ప్రాధాన్యతలు కల్పించటం జరిగిందని, అయితే వారికి బాల్య దశలోనే చెప్పుకోలేని అవస్థలు ఎదురవుతున్నాయని, వాటిని రూపు మాపే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ దక్కత క్రిష్ణ మూర్తి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల భవిష్యత్ మెరుగు పడకపోతే భవిష్యత్ భారతం మసకబారుతుందని ప్రతీ ఒక్కరూ గ్రహించాలని అన్నారు. బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, బాలికల పట్ల లైంగిక భౌతిక దాడులు, వరకట్న వేధింపులతో ఒక ప్రక్క పౌష్టికాహారం లోపం మరో ప్రక్క బాలికలను వేధిస్తున్నాయి అని, పరిస్థితులు చక్కదిద్దే ప్రభుత్వ ప్రయత్నాలు సమర్థంగా అమలు జరగాలని క్రిష్ణ మూర్తి అన్నారు.



పొందూరులో : రాష్ట్రంలో బాలికా విద్యాపురోగాభివృద్ధిసాధన దశగా వడివడిగా అడుగులు వేస్తున్న ఈ తరుణంలో నేటి బాలికలే రేపటి మేధావులు కావాలని జేమ్స్ బొల్లినేని మెడికల్ స్కిల్ డైరెక్టర్ సిహెచ్ నాగేశ్వరరావునేటితరం బాలికలకు పిలుపునిచ్చారు. లోలుగు ఉపహార స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంనిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ పై విధంగా అన్నారు.నేటి బాలికలు అందరూ విద్యావంతులై ఉన్నతమైన స్థానంలో నిలవాలని అయన పిలుపు నిచ్చారు.ఉపాధినిచ్చే వృత్తి విద్యా కోర్సును అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపహార్ సంస్థ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ రంజిత్ కుమార్ పాణి, జేమ్స్ ఏరియా మేనేజర్ రామయ్య, ఉపహార్ ఏరియా మేనేజర్ బి.యం.పాల్, ఫైనాన్స్ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఏసుదాసు కమ్యూనిటీ ఫెసిలిటర్ లోపింటి అప్పారావు, స్టాఫ్ మోహన్, ఉగాది, స్వాతి,శ్రీను రాజా తదితరులు పాల్గొన్నారు.

రామకౌండిన్యకు కృష్ణమయూఖం నర్తన పురస్కారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : జనవరి 19 నుంచి 22 వరకు నాగపూర్‌లో జరిగిన కృష్ణమయూఖం నృత్యోత్సవాలలో శ్రీకాకుళం నగరానికి చెందిన గురువు రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్యుడు రామకౌండిన్య కూచిపూడి నాట్యం ప్రదర్శించి ఆహుతులను అలరించారు. ఈ నృత్యోత్సవాలలో వివిధ రాష్ట్రాల నుండి వివిధ నాట్యరంగాలలో నిష్ణాతులు అయిన నృత్య కళాకారులు పాల్గొనగా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి రామకౌండిన్య ను కూచిపూడి విభాగం లో ఎంపిక చేశారు. ప్రదర్శన అనంతరం శ్రీకృష్ణ సాంస్కృతిక సంచాలకులు ప్రమీల ఉన్నికృష్ణన్, రాష్ట్రసంత్ తుకాడోజీ మహారాజ్ నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం లలిత కళా విభాగాధిపతి సంయుక్త, కథక్ నిపుణులు లలిత హర్దాస్, ప్రముఖ తబలా నిపుణులు అనిరుధ దేశ్‌పాండే, రామకౌండిన్య ను కృష్ణమయూఖం నర్తన పురస్కారం తో సత్కరించారు.